# ఈతా కమ్మా కోతాము రావే!

కమ్మా కోతాము రావే
ఎంకమ్మా ఈతా
కమ్మా కోతాము రావే
గడశివ్వ దీసుకుని, కమ్మాల కత్తి గట్టి
రెడ్డోని వాంపులాకు, గుట్టాగ మనం బోయి
కమ్మా కోతాము రావే
ఎంకమ్మా ఈతా
కమ్మా కోతాము రావే

రెడ్డోడు కోపమోడు, మనని జూస్తె కొడతాడు
కమ్మ కత్తి గుంజుకొని, మనల్నెల్ల గొడ్తాడు
వంగ బెట్టి గభీ గభీ గుద్దుతాడు
కమ్మాను కొయ్యా నేను రాను మావ
ఈతా కమ్మాను కొయ్యా నేను రాను మావ

మాగంటి.org www.maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మంచి మంచి రెబ్బాల, అంది అంది నేన్ గోస్తా
జెప్ప జెప్ప కోస్తుంట, రప్ప రప్ప మోపుగట్టు
చీరేసి ఆరేసి, అంతెత్తు మోపు గట్టు
కమ్మా కోతాము రావే
ఎంకమ్మా ఈతా
కమ్మా కోతాము రావే

మంచి మంచి రెబ్బాల, అంది అంది నువ్వు గోయ్యబోతె
నీ దొడ్డి కాళ్ళు ఇరగ్గొడ్తాడు ఓ మావ,
సింగారి నా సీర సించిపెడ్తాడు ఓ మావ
కమ్మాను కొయ్యా నేను రాను మావ
ఈతా కమ్మాను కొయ్యా నేను రాను మావ

కస్తీగ ఎత్తుకోని, తెస్తాను ఇంటిలోకి
కమ్మ రెబ్బలు చీల్చిపెడత
ఈతాకు పట్టె పట్టి సాపాను అల్లితేను
అంగట్ల అమ్ముకోని, ఆయీగా ఉందాము
కమ్మా కోతాము రావే
ఎంకమ్మా ఈతా
కమ్మా కోతాము రావే


PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఇది తెలంగాణా జానపదం. అందజేసిన చకిలం మాలిని గారికి ధన్యవాదాలు.

Keywords: kammA kOtAmu rAvE, telangANA jAnapada pATalu, telangANA jAnapada sAhityamu, jAnapada sahityam

www.మాగంటి.ఆర్గ్ www.maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com